ప్రజాశక్తి

గురువారం 29 ఆగస్టు 2024 · 8 పేజీలు

ఎన్‌టిఆర్ · కృష్ణా

త్వరలో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన
- వేగంగా కుదప ప్రాజెక్టు పనులు
- నాలుగు మండలాల్లో నీటి శాంపిళ్ల పరీక్ష
- కిడ్నీ వ్యాధి ప్రభావం తగ్గింపునకు చర్యలు
- బాధితులకు పూర్తి వైద్య సహాయం
- సిపిఎం ఆందోళన నేపథ్యంలో కలెక్టర్ పర్యటన

ఎ.కొండూరు మండలం డీప్లానగర్ తండావాసులతో ముఖాముఖి నిర్వహిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - ఎ.కొండూరు : వచ్చే మార్చి నాటికి పూర్తి స్థాయిలో కృష్ణానది నుండి తాగునీటిని సరఫరా చేసి కిడ్నీవ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. ఎ.కొండూరు పరిసర ప్రాంత గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించేందుకు రెడ్డిగూడెం మండలం కుదప వద్ద రూ.50 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎ.కొండూరు ప్రాంతంలో కిడ్నీ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న అక్కడి తహశీల్దారు కార్యాలయం ఎదుట సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మండలంలోని వివిధ గిరిజన తండాలు, గ్రామాలకు చెందిన ప్రజలు, కిడ్నీ రోగులు ధర్నా నిర్వహించారు. అలాగే ఈనెల 27న విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను సిపిఎం నేతలు కలిసి కిడ్నీవ్యాధి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ సృజన బుధవారం ఏ కొండూరు ప్రాంతంలో పర్యటించారు. కుదప వద్ద జరుగుతున్న రక్షిత తాగునీటి రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎ.కొండూరు మండలం డీప్లానగర్ తండావాసులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను, మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వద్ద కలెక్టర్

(మిగతా 2లో)

ఎ.కొండూరులో కిడ్నీ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌కు సిపిఎం నేతల విజ్ఞప్తి

గిరిజనులను కిడ్నీ వ్యాధుల బారి నుండి రక్షించేందుకు ఎ.కొండూరులో కిడ్నీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్ సృజనకు సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, మండల నాయకులు పానెం ఆనందరావు, ఆళ్ల అంబిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీప్లానగర్ తండాలో కలెక్టర్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో కిడ్నీ బాధితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి సిపిఎం నాయకులు తీసుకెళ్లారు. ప్రతి ఇంటికీ కృష్ణా జలాలను సరఫరా చేయాలని, కిడ్నీ వ్యాధితో మరణించిన వారికి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, బాధితులకు నాణ్యమైన మందులు, పౌష్టికాహారం ప్రభుత్వం అందజేయాలని కోరారు.

యాడ్ ఏజెన్సీలు, స్టేడియాల నిర్వహణపై

సమగ్ర విచారణ

- వియంసి కౌన్సిల్లో నిర్ణయం
- సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబును అడ్డుకున్న పాలకపక్షం
- మేయర్ పోడియం వద్ద నిరసన

వైసిపి, టిడిపి సభ్యులను వారిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి

మేయర్ పోడియం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : యాడ్ ఏజెన్సీలు, స్టేడియాల నిర్వహణ తీరుపై విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్‌లో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వీటిపై సమగ్ర విచారణ జరపాలని కౌన్సిల్‌లో నిర్ణయించారు. అజెండాలోని పలు అంశాలపై సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో వియంసి కౌన్సిల్ సమావేశం గరంగరంగా సాగింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అజెండాలోని 38, 39, 40, 41 అంశాలపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడేందుకు ప్రయత్నించగా, మేయర్ అడ్డుకున్నారు. టిడ్కో గృహాలు కేటాయించకకుండానే లబ్ధిదారుల నుంచి రుణాల వసూలుకు బ్యాంక్‌లు వత్తిడి చేయడం, టిడ్కో గృహాలు లబ్ధిదారులకు కేటాయింపు, వీధి విక్రయ దారులకు గుర్తింపుకార్డులు మంజూరు, రుణ పరపతి కల్పన, అర్హులకు సామాజిక సంక్షేమ ఫించన్ల మంజూరు, నిలుపుదల చేసిన సామాజిక పింఛన్ల పునరుద్ధరణకు సత్యబాబు తీసుకొచ్చిన ప్రతిపాదనలపై కనీసం మాట్లాడనీయలేదు. మేయర్‌తోపాటు సీనియర్ కార్పొరేటర్లు అడపా శేషగిరి, పుణ్యశీల, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ తదితరులు అడుగడుగునా అడ్డుతగులుతూ ఎదురుదాడికి దిగారు. దీంతో అప్రజాస్వామిక, నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ బోయి సత్యబాబు మేయర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. నగరానికి ఐదు కిలోమీటర్ల పరిధిలో రెండ్లు సెంట్ల చొప్పున స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి పేదలందరికీ ఇవ్వడానికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే రాజధాని ప్రాంతంలో 'ఆర్ ఫైవ్' జోన్‌లో గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సెంటు స్థలం లబ్దిదారులకు నూతన ప్రభుత్వం ఎక్కడ స్థలాలను కేటాయిస్తారో స్పష్టం చేయలేదని, దీనిపై స్పష్టత ఇవ్వాలని సత్యబాబు డిమాండ్ చేశారు. ఆర్‌ఫైవ్ జోన్‌లో స్థలం పొందిన వారికి ప్రస్తుత ప్రభుత్వం ఎక్కడ స్థలం ఇస్తుందో స్పష్టత లేదని వైసిపి కార్పొరేటర్ అడపా శేషగిరి అన్నారు. టిడ్కో గృహాలను మరో నాలుగు మాసాల్లో ప్రభుత్వం పంపిణీ చేస్తుందని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి తెలిపారు. నగరంలో కార్పొరేట్ ప్రకటన సంస్థల వ్యవహారంపై సమగ్ర విచారణకు జాయింట్ మీటింగ్ నిర్వహించాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా

(మిగతా 2లో)

మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి

విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభల్లో వక్తలు

వార్తలు లోపలి పేజీల్లో

ఆత్మవిశ్వాసం, సంకల్పంతో ఎదిగిన అన్నపూర్ణ

వార్త 8లో

అభినందనసభలో వక్తలు

సాగునీటి సంఘాలకు ఎన్నికలు!

- కృష్ణాజిల్లాలో 172 సంఘాలు
- 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యూయుఎ) పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. దీనిలో భాగంగానే డబ్ల్యూయుఎలకు ఎన్నికలు నిర్వహించాలని బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. దీంతో క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితాల రూపకల్పనకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం సిద్ధమవుతోంది.

1999-2004 మధ్యకాలంలో ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం తొలుత సాగునీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించింది. తిరిగి రాష్ట్ర విభజన తర్వాత 2015లో ఆ సంఘాలను పునరుద్ధరించింది. అధికార పార్టీ నేతలకు మాత్రమే కమిటీల్లో అవకాశం కల్పించేలా టిడిపి ప్రభుత్వం వ్యవహరించిందని అప్పట్లో వైసిపి ఆరోపించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణాజిల్లాలోని 172 సాగునీటి వినియోగదారుల సంఘాలను, 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలను, ప్రాజెక్టు కమిటీని జగన్ ప్రభుత్వం 2019 సెప్టెంబర్లో రద్దు చేసింది. ఐదేళ్ల కాలపరిమితి ముగియకముందే ఈ కమిటీలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని టిడిపి ఆరోపించింది.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సన్నాహాలు

కాల్వల ఆయకట్టు పరిధిలో భూమి విస్తీర్ణం, రైతుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని ప్రాదేశిక నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారు. వీటికి ఎన్నికయ్యే వారిని నీటి సంఘం సభ్యులుగా (టిసిలు) పరిగణిస్తారు. ఆయకట్టు పరిధిలోని రైతులు టిసిలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈక్రమంలో కాల్వల ఆయకట్టు పరిధిలో వ్యవసాయ భూములున్న రైతుల పేర్లను గుర్తించి రెవెన్యూ యంత్రాంగం ఓటర్ల జాబితాలను రూపొందిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలోని ఆయకట్టు పరిధిలో 12 మంది టిసిలుండగా, 2015లో టిడిపి ప్రభుత్వం ఆరుగురు సభ్యులకు కుదించింది. ఎన్నికైన టిసిలు డిసి కమిటీని, డిసి కమిటీ ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటుంది.

కాలువలు, డ్రయిన్లు నిర్వహణ ముఖ్యం

ఎన్నికైన కమిటీలు

(మిగతా 2లో)

కేసులు, జరిమానాలు ఆపకపోతే 2 నుండి ఆందోళనలు

సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నేత కాశీనాథ్ హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : ఆటోలపై కేసులు, జరిమానాల విధింపును నిలుపుదల చేస్తామని అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే సెప్టెంబర్ 2 నుంచి ఆందోళనకు దిగుతామని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. ఆటో కార్మికులపై ట్రాఫిక్ నిబంధనల పేరుతో జరిమానాలు విధించడాన్ని ఆపాలని, ఇప్పటివరకు వేసిన జరిమానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు హామి ఇచ్చిన మేరకు ఆగస్టు 31లోపు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆటో కార్మికులు ఆధార్, సి బుక్ కాపీలు చూపి నెంబరింగ్ వేయించుకోవాలన్నారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆటోలపై వేలాది

(మిగతా 2లో)

నేడు గిడుగు జయంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ : మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన గురువారం ఉదయం 10.30 గంటలకు తెలుగు భాషా వైతాళికుడు గిడుగు వెంకట రామమూర్తి 161వ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నారు. విజయవాడ గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవనం గ్రౌండ్ ఫ్లోర్ (ఎంబివికె పక్కన)లో జరిగే ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపన్యాసకులు వలివేటి వెంకట శివరామకృష్ణ మూర్తి, ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు తదితరులు పాల్గొంటారు.

ఎడిసిపిగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ - 2 ఎడిసిపిగా జి.రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురంలో ఎస్‌ఇబి అడిషనల్ ఎస్‌పిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన...ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

జూన్ నాటికి పిఎంఎవై గృహాలను పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - మైలవరం : పీఎంఏవై పథకం ద్వారా మంజూరైన పక్కా గహాల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సూచించారు. వచ్చే జూన్‌నాటికి పూర్తి చేయకపోతే నిధులు విడుదలయ్యే అవకాశం ఉండదన్నారు. గహాల నిర్మాణంలో లబ్ధిదారులుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జి.కొండూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న గహనిర్మాణ లేఅవుట్‌ను బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.రజిని కుమారి, హౌసింగ్ ఇఇ గఫూర్, డీఈ శ్రీనివాసరావు, డీఎస్ఓ మోహన్ బాబు, ఎంపీడీవో అనురాధ పాల్గొన్నారు.

వైసిపి మైలవరం, పెనమలూరు సమన్వయకర్తలుగా జోగి, చక్రవర్తి

ప్రజాశక్తి - మైలవరం : వైసిపి మైలవరం, పెనమలూరు నియోజకవర్గాల సమన్వయకర్తలుగా జోగి రమేష్, దేవభక్తుని చక్రవర్తి నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

సిపిని కలిసిన 'బార్' కార్యవర్గం

ప్రజాశక్తి - విజయవాడ : ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త చంద్రమౌళి, అరిగల శివరామ ప్రసాద్ (రాజా) తదితరులు బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ శ్రీ ఎస్ వి రాజశేఖరా బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి, కోర్టు పని గంటల్లో ఎదురవుతున్న ట్రాఫిక్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు గండూరి వెంకట రామశర్మ, నిడుమోలు సుబ్రమణ్యం, తలతోటి క్రాంతి కుమార్, చవల రవికుమార్, సిద్దాబత్తిని రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మంచినీటి సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - విజయవాడ : మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మరమ్మతుల్లో ఉన్న వాల్వ్ ను వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ఫైజర్‌పేటలో బుధవారం ఆయన పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.

మొదటిపేజీ తరువాయి

కేసులు, జరిమానాలు ఆపకపోతే 2 నుండి ఆందోళనలు

రూపాయలు జరిమానాలు విధిస్తూ ఆర్టీవో, పోలీస్ అధికారులు కేసులు రాయడంతో ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోందన్నారు. దీనిపై సిపిని కలిసి వినతిపత్రం సమర్పించామన్నారు. సిపి వెంటనే స్పందించి జరిమానాలు ఆపేందుకు, గతంలో మాదిరిగా నెంబర్ సిస్టం పెట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. పదేళ్లుగా డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రైవేట్ ఫైనాన్సర్లు, ఆర్‌టిఎ కిందిస్థాయి అధికారులు, పాలకుల చర్యల వల్ల కార్మికులు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. అవుటాఫ్ అనే పేరుతో రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు జరిమానా విధిస్తున్నారని తెలిపారు. మణిపాల్ ఆస్పత్రి వద్ద జరిమానా కట్టలేదని ఓ ఆటో ఆపేశారని, అందులో ఉన్న గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లాలన్నా వదలకుండా జరిమానా విధించడం ఆర్‌టిఎ అధికారుల దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. 'ఈ' చలానాల పేరుతో సిగ్నల్‌వ్యవస్థ వద్ద రాస్తున్న కేసులు ఆపాలన్నారు. కేంద్రం పెట్టిన మోటార్ వెహికల్ చట్ట సవరణ, జీవో 21, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఆటో కార్మికులకు ఉరి తాడులా మారాయన్నారు. నగరంలో 60 వేలు ఆటోలు తిరుగుతున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని, దీంతో ట్రాఫిక్ సమస్యకు ఆటోలే కారణమన్న నెపంతో వేధించడం సరికాదన్నారు. మీడియా సమావేశంలో యూనియన్ నగర కార్యదర్శి కె.దుర్గారావు, బి.రూబెన్ కుమార్, నాయకులు విజ్జి భాస్కరరావు, ఎస్.కె.దుర్గావళి, రాఘవ, గంగాధర్, రాజు, కోటయ్య, శ్రీను, పి.తిరుపతయ్య, చిన్నా, అనిల్ పాల్గొన్నారు.

యాడ్ ఏజెన్సీలు, స్టేడియాల నిర్వహణపై సమగ్ర విచారణ

నిర్ణయించింది. ప్రకటనల రూపంలో ఆయా ఏజెన్సీలు భారీ మొత్తంలో వసూలు చేసుకుంటూ, విఎంసికి చెల్లించాల్సిన కోట్లాది రూపాయల పన్నులు మాత్రం చెల్లించడం లేదని టిడిపి సీనియర్ కార్పొరేటర్ ముమ్మనేని వెంకట ప్రసాద్ తీసుకొచ్చిన ప్రతిపాదనపై కౌన్సిల్‌లో పెద్ద దుమారం రేగింది. ఇదే అంశంపై పార్టీలకతీతంగా సభ్యులంతా మాట్లాడారు. ఏడాదికి రూ.40 కోట్ల వరకు యాడ్ ఏజెన్సీలు పొందుతూ, ఒక్క పైసా కూడా విఎంసికి జమ చేయకపోతే పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఏమి చేస్తున్నారని సభ్యులు ముమ్మనేని ప్రస్తార్, జాస్తి సాంబశివరావు, బోయి సత్యబాబు, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, పుణ్యశీల అడపా శేషు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆదేశించారు. విఎంసికి చెందిన స్టేడియాల నిర్వహణపై కూడా కౌన్సిల్‌లో పెద్దఎత్తున దుమారం రేగింది. స్టేడియాలను ప్రయివేటు వ్యక్తులు మంచి ఆదాయ వనరులుగా చేసుకుంటున్నారని, వీటిపై విఎంసికి ఎటువంటి అధికారం లేకుండాపోతోందని, దీనిపై విచారించాలని టిడిపి కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కూడా పార్టీలకతీతంగా సభ్యులందరూ అధికారుల వైఖరిపై మండిపడ్డారు. స్టేడియాల నిర్వహణ తీరుపై సమగ్రంగా చర్చించి, ఒక నిర్ణయం చేయాలని మేయర్ భాగ్యలక్ష్మీ...కమిషనర్ ధ్యానచంద్రను ఆదేశించారు.

అభివృద్ధి పనుల్లో పక్షపాతం వీడాలి

అభివృద్ధి పనుల్లో పక్షపాతం చూపితే సహించేదిలేదని పలువురు సభ్యులు అధికారులను హెచ్చరించారు. పక్షపాతంగా వ్యవహరిస్తే రీకాల్ చేయించాల్సి వస్తుందని వైసిపి కో ఆప్షన్ సభ్యులు ముసునూరి సుబ్బారావు ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. మూడో డివిజన్ వైసిపి కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక తన డివిజన్‌లో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ పేరుతో గతంలో శంకుస్థాపన చేసిన అనేక రోడ్ల పనులు ఆగిపోయాయని రెండో డివిజన్ వైసిపి కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలకుమారి కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, అధికారులు బాధ్యతారాహిత్యంగా సమాధానాలు చెబుతున్నారని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టిడిపి సభ్యులు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్లలో జరుగుతున్న పనుల విషయంలో ఎంఎల్ఎ జోక్యం ఏమీ ఉండదన్నారు. గత మూడున్నరేళ్లలో తమను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఓడిపోయిన వారితో తమ తమ డివిజన్లలో శంకుస్థాపనలు చేయించారని టిడిపి సభ్యులు గుర్తుచేశారు. పార్టీలకతీతంగా సభ్యులందరికీ న్యాయం జరిగే విధంగా నిధుల లభ్యతను బట్టి డివిజన్లలో పనులు చేయిస్తామని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఓవైపు ఏళ్ల తరబడి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ.10 వేల వేతనం ఇస్తూ, మరోవైపు కార్పొరేటర్ల గౌరవ వేతనాన్ని రూ.6 వేల నుండి రూ.25 వేలకు పెంచుకోవడానికి పెట్టిన ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు స్పష్టం చేశారు. విఎంసి నూతన భవన నిర్మాణంలో అవినీతి అక్రమాలపై నిజనిర్ధారణ కమిటీతో విచారణ జరిపించాలని కౌన్సిల్ తీర్మానించింది. దీనిపై సమగ్ర విచారణకు టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి డిమాండ్ చేశారు. ఈపనుల్లో కాంట్రాక్టర్ నుండి మేయర్‌కు కూడా ముడుపులు తీసుకున్నట్లు బాలస్వామితోపాటు కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మేయర్ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి జరిగే పనుల్లోనైనా అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సభ్యులు జాస్తి సాంబశివరావు, ఇతర సభ్యులు కోరారు. అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయించాలని బోయి సత్యబాబు కోరారు. 'చంద్రన్న బీమా' పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్మికులకు బట్టలు, చెప్పులు, నూనె ఇవ్వాలని సత్యబాబు, బాలస్వామి కోరారు. కుక్కల బెడద గురించి మేయర్ ప్రస్తావించారు. ఇందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి కోరారు. పారిశుధ్య సిబ్బందిని భర్తీ చేసుకోవాలని సత్యబాబుతో పాటు జాస్తి సాంబశివరావు కోరారు.

మ్యాంగో మార్కెట్‌పై రగడ

స్థానిక కేదారేశ్వరపేటలోని మ్యాంగో మార్కెట్ షాపులు, కోల్డ్ స్టోరేజీల నిర్వహణపై కౌన్సిల్‌లో అధికార వైసిపి, టిడిపి సభ్యుల మధ్య పెద్ద దుమారం రేగింది. షాపులెన్ని, ఎన్నిటికి లైసెన్స్‌లున్నాయి, కోల్డ్‌స్టోరేజీలకు లైసెన్సులున్నాయా వీటన్నింటిపై సమగ్రమైన సమాధానమివ్వాలని అధికార వైసిపి సీనియర్ కార్పొరేటర్ బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల వేసిన ప్రశ్నకు అధికారుల నుంచి సరైన సమాచారం రాలేదు. దీంతో ఆమె అధికారులపై మండిపడ్డారు. మ్యాంగోమార్కెట్ వలన తన 34వ డివిజన్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు పడటమే గాక, అనధికారికంగా నిర్వహిస్తున్న కోల్డ్‌స్టోరేజీలతో ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరని పుణ్యశీల ప్రశ్నించారు. ఇదే అంశంపై ఇటీవల వైసిపి నుంచి బిజెపిలోకి వెళ్లిన కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మ్యాంగోమార్కెట్‌ను అక్కడి నుంచి ఇతర ప్రాంతానికి తరలించాల్సిన అవసరం లేదన్నారు. టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ అధికార వైసిపి కార్పొరేటర్ మ్యాంగోమార్కెట్ వ్యవహారంలో లేనీపోనీ ఆరోపణలు చేస్తున్నారని, మామూళ్లలో వచ్చిన తేడాల వల్లనే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. దీనిని పుణ్యశీల తీవ్రంగా ఖండించారు. 171 షాపులుంటే 129 షాపులున్నాయని రెండు రకాల సమాధానాలివ్వడం ఏమిటని సిటీ ప్లానర్‌ను మేయర్ ప్రశ్నించారు. విఎంసి స్థలాలు ఆక్రమించుకొని షాపులు ఏర్పాటు చేసుకొని భారీ మొత్తంలో ఆదాయాలు గడిస్తుంటే ఎందుకు పట్టించుకోరని సభ్యులు ప్రశ్నించారు. మ్యాంగో మార్కెట్ నిర్వహణ తీరుపై పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ధ్యానచంద్ర సమాధానమిచ్చారు. కొండ ప్రాంతాల్లో పనులు జరగక ప్రజలు తిట్టుకునే పరిస్థితి వచ్చిందని, 18 డివిజన్లు కొండ ప్రాంతాల్లో ఉన్నాయని, నామినేషన్ పద్ధతిలో పనులు చేయించి, వెంటనే బిల్లులు చెల్లించే విధంగా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించాలని మేయర్ భాగ్యలక్ష్మీ కమిషనర్‌ను ఆదేశించారు.

త్వరలో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు

సృజన మీడియాతో మాట్లాడుతూ కుదప ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. 200 కిలో మీటర్ల పైపులైన్ పనులకుగాను ఇప్పటికే 30 కిలో మీటర్ల పనులు పూర్తయ్యాయన్నారు. మరో 70 కిలో మీటర్ల పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. సంప్ నుంచి కృష్ణా జలాలను శుద్ధి చేసి ఓవర్ హెడ్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తామని, అక్కడ నుండి ఎ.కొండూరు మండలంలోని 38 కిడ్నీ ప్రభావిత గ్రామాలు, తండాలకు పైపులైన్లు, డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తామన్నారు. అప్పటి వరకు 38 ఆవాసాల పరిధిలోని 56 పాయింట్లలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకుల్లో ట్యాంకర్ల ద్వారా కృష్ణా జలాలను నింపి ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రతి పాయింట్ వద్ద స్థానిక గ్రామస్తులతో కమిటీని ఏర్పాటు చేసి నీటి సరఫరాను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎ.కొండూరు ప్రాంతంలోని భూగర్భ జలాల్లో లోహ మూలకాల శాతం ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైందన్నారు. ఈ నేపథ్యంలోనే కిడ్నీ వ్యాధి ప్రబలుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఎ.కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం, తిరువూరు మండలాల్లో భూగర్భ జలాల నమూనాలను పరీక్షించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గంపలగూడెం మండలంలోని రెండు ఆవాసాల్లో నీటిని పరీక్షించగా తాగేందుకు సురక్షితం కాదని తేలిందన్నారు.

కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సమగ్ర సర్వే

కిడ్నీ వ్యాధి బాధితులను గుర్తించేందుకు ఎ.కొండూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, తిరువూరు మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులకు మందులతో పాటు వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఎ.కొండూరు పీహెచ్‌సీ పరిధిలో దాదాపు 216 మంది క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)తో బాధపడుతున్నారని, వీరిలో 25 మందికి డయాలసిస్ సేవలు అందుతున్నాయని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.వి.రమణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఇన్చార్జి గిరిజన సంక్షేమాధికారి, డ్వామా పీడీ జె.సునీత, డిపివో శ్రీనివాస్ యాదవ్, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, కృష్ణారావుపాలెం గ్రామ సర్పంచ్ పి.నాగమల్లేశ్వరి, ఇన్చార్జి ఎంపిడిఒ శ్రీకృష్ణ పరమాత్మ ఉన్నారు.

సాగునీటి సంఘాలకు ఎన్నికలు!

తమ పరిధిలోని కాల్వలు, సాగునీటి డ్రైన్ల మరమ్మతులు, నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు వీటికి అవసరమైన మొత్తంలో నిధులను విడుదల చేయడం లేదు. భూమి శిస్తు ద్వారా సమకూరిన నిధుల ద్వారా మాత్రమే వీటి నిర్వహణ చేపట్టాలని ఉత్తర్వులు ఇవ్వడం సమస్యగా మారింది. ఈనేపథ్యంలో ప్రభుత్వం నీటి సంఘాలను ప్రజాస్వామికంగా పునరుద్ధరిచండంతోపాటు శిస్తు వసూలుతో ముడిపెట్టకుండా కనీస నిర్వహణకు సకాలంలో నిధులు విడుదల చేయాల్సి ఉంది.

ఆయకట్టు ఇలా

బందరు కాల్వ పరిధిలో 1.51 లక్షలు, కృష్ణా ఈస్టర్న్ బ్యాంకు కెనాల్ (కెఇబి) కింద 1.38 లక్షలు, ఏలూరు కాల్వ కింద 0.64 లక్షలు, రైవస్ కాల్వ కింద 2.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఖరీఫ్‌లో 141.72 టిఎంసిలు, వేసవిలో తాగునీరు, రబీ పంటల సాగుకు మరో 28.56 టిఎంసిలు నీరు విడుదల చేయాల్సి ఉంటుంది. నిర్వహణ అస్తవ్యస్తవంగా మారడంతో 170. 26 టిఎంసిల నీటిని విడుదల చేసినా కాల్వల శివారు భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. మరోపక్క డెల్టాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొద్దిపాటి వర్షాలకే పంట పొలాలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

టి.సి. ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, ఆళ్ళవారిపాలెం, చాగంటిపాడు గ్రామ కాపురస్తులు వీరంకి సాంబశివరావు తండ్రి : వెంకటేశ్వరరావు అను నా యొక్క ఒరిజినల్ డిగ్రీ విద్యార్హత బదిలీ (టి.సి.) పోయినది. నేను చాగంటిపాడు గ్రామం నుండి తోట్లవల్లూరు నా యొక్క సర్టిఫికెట్ జిరాక్స్ తీయించుకొను నిమిత్తం వెళుచుండగా మార్గమధ్యలో పోయినది. ఎంత వెదికినా దొరకలేదు. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌లో గానీ, తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో గానీ ఇవ్వగలరు.

ఇట్లు
వీరంకి సాంబశివరావు, తండ్రి : వెంకటేశ్వరరావు,
చాగంటిపాడు (ఆళ్ళవారిపాలెం),
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.
సెల్ నెం : **9985260536**

పట్టాదారు పాస్‌బుక్ పోయినది

నేను ఇంటూరి పిచ్చయ్య, తండ్రి : పున్నయ్య ఖమ్మంజిల్లా, మధిర మండలం, దెందుకూరు గ్రామ నివాసి అయిన నేను తెలియజేయునది ఏమనగా, నా కూతురు పాతూరి పద్మావతి గంపలగూడెంలో వైద్యవృత్తి నిర్వహిస్తుంది. నాకు చెందిన విలువైన ఆస్తి ధృవపత్రాలు కూతురు పద్మావతి వద్దనే ఉంటాయి. అయితే నాకు బ్యాంకు అవసరాల నిమిత్తం పద్మావతి వద్ద వున్న ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకం నెం. **07M13J010000705** అను నెంబర్‌తో ఉన్న పాస్ పుస్తకాన్ని జిరాక్స్ తీయించేందుకు ది. 21-8-2024 బుధవారం నాడు ఇంటివద్ద నుండి బైక్‌పై వెళ్ళాను. అక్కడకు వెళ్లి చూడగా బైక్ కవర్‌లో వున్న పాస్‌పుస్తకం కనిపించలేదు. చుట్టుపక్కల వ్యక్తులను ఆరా తీశాను. కాని దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
ఇంటూరి పిచ్చయ్య,
కేరాఫ్ డా॥ పి.పద్మావతి, కమలా నర్సింగ్‌హోమ్,
మెయిన్‌రోడ్డు, గంపలగూడెం,
సెల్ నెం : **9494961221, 9491638283**

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 185/2022 in MVOP No. 3/2022

బిట్వీన్ :
గూడపాటి రాణి మరియు అనదర్ .... పిటీషనర్స్
మరియు
పాతూరి లక్ష్మిప్రసాద్ మరియు అదర్స్.... రెస్పాండెంట్స్
టు :
అద్దేపల్లి కోటేశ్వరరావు, తండ్రి : గాంధీ, డోర్ నెం. 6-217 బి.జె.పి. నగర్, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు MVOP No. 3/2022 లో మీరు రెండవ రెస్పాండెంట్ అయిన మీరు I.A. No. 185/2022 అనే పిటీషన్‌లో ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ కాలయాపన చేస్తున్నందుకు శ్రీ కోర్టువారు పబ్లికేషన్‌కు ఆర్డరు వేసినారు. ది. 30-09-2024న పైన పేర్కొనబడిన కోర్టునకు ఉదయం 10-30 గం.లకు మీరు వ్యక్తిగతంగా గానీ లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలయును. లేనియెడల మీకు పరోక్షంగా పైన పేర్కొనబడిన పిటీషన్ విచారించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 30-9-2024

ఇట్లు
ఎం.పి.కొండయ్య,
పిటీషనరు తరపు న్యాయవాది,
మచిలీపట్నం.
సెల్ నెం : **9866358239.**

మోపిదేవి జడ్‌పి పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-మోపిదేవి : కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరిగి విద్యార్థులతో సంభాషించి చదువుపై వారికి ఉన్న శ్రద్ధశక్తులను గమనించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల పర్యవేక్షణలో పెంచుతున్న ఆర్గానిక్ మొక్కలను. ఆకు కూరల పాదులను చూపిం చారు. అనంతరం కలెక్టర్ విద్యా ర్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలసి కింద కూర్చుని తిన్నారు. విద్యా శాఖ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

డంపింగ్ యార్డ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మండల కేంద్రమైన మోపిదేవిలో ఉన్న డంపింగ్ యార్డును ఉపయోగించడం లేదని నిరుపయోగంగా ఉంటుందని చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని ప్రజలు జిల్లా కలెక్టర్ బాలాజీకి ఫిర్యాదు చేశారు. మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ తనిఖీ నిమిత్తం మోపిదేవి విచ్చేసిన జిల్లా కలెక్టర్ బాలాజీని జనసేన నాయకుడు కోసూరు రామాంజనేయులు ఇలియాస్ షారుక్ ఖాన్ కలిసి ఫిర్యాదు చేశాడు. మోపిదేవి గ్రామపంచాయతీలో రిక్షా బండ్లు ద్వారా ట్రాక్టర్ ద్వారా గ్రామంలో సేకరించిన చెత్తను కోసూరు వారి పాలెం వెళ్లే కరకట్టపై పడవేస్తున్నారని అక్కడ కుక్కలు,పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దుర్వాసన వెదజల్లుతోందని దానివల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీకోసంలో తెలియజేయాలని కలెక్టర్ కోరగా గతంలో మీకోసంలో కార్యక్రమంలో అర్జీ సమర్పించిన ప్రయోజనం లేదని, అలాగే గతంలో డి.పి.ఓ కు కూడా చెప్పానని తెలియజేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ బాలాజీ డిపిఓ నాయక్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

కాల్వలోకి దూసుకెళ్లిన కారు

ఏలూరు కాల్వలోకి దూసుకెళ్లిన కారు

- ఒకరు గల్లంతు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాలువలలో టవేరా కారు దూసుకెళ్లిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కారుతోపాటు ఏలూరు కాలువలో ప్రమాదవశాత్తు గలంతైన వ్యక్తి కంకిపాడు మండలం మారేడుమాక గ్రామానికి చెందిన గుడిసె రాజేష్ (36)గా గుర్తించారు. తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదంపై గుడిసె రాజేష్ భార్య అనూష స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశం వద్దకు కుటుంబ సభ్యులు చేరుకుని రాజేష్ ఆచూకీ కోసం కన్నీరు మున్నీరయ్యారు. ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా.. ఇతర కారణాలు ఏమన్నా ఉన్నాయా? అన్న వైపు పోలీసులు విచారిస్తున్నారు.

వ్యక్తికి ఏడాదిన్నర జైలు

ప్రజాశక్తి-గన్నవరం : భార్యను చిత్రహింసలకు గురిచేసిన కేసులో భర్తకు ఏడాదిన్నర జైలు శిక్ష గన్నవరం కోర్టు బుధవారం విధించింది. గన్నవరం ఉపాధ్యాయ నగర్ కు చెందిన జరీన ఇచ్చిన ఫిర్యాదుపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేయగా తదుపరి దర్యాప్తు పూర్తి చేసి ముద్దాయి అయిన షేక్ మాబు సుభానీకి 8వ గన్నవరం అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో సాక్ష్యులను విచారించిన న్యాయస్థానం ముద్దాయి పై నేరం నిరూపణ కావడం తో 1 సంవత్సరం 6 నెలలు జైలుశిక్ష, 1500 రూ. జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఒక నెల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. ప్రసన్న వాదనలు వినిపించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తేలప్రోలు-నూజివీడు రైల్వే స్టేషన్ల మధ్యలో ఎల్.సి.నెం. 331 రైల్వే మాన్యువల్ గేటు స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి.) నిర్మాణానికి స్థానిక రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు వీరవల్లి రైల్వేస్టేషన్‌లో స్థలం పరిశీలించారు. తుది ఎలైన్మెంట్ ఎంపిక త్వరగా పూర్తికావటానికి సలహాలు, సూచనలు సేకరించారు. ఈ సందర్భంగా రైల్వే ప్లానింగ్ ఇంజనీర్లు మాట్లాడుతూ ఇప్పుడున్న ఆర్ అండ్ బి రోడ్డు యధాతథంగా ఒక ఎలైన్మెంట్, రంగన్నగూడెం-కొమ్మూరు రోడ్డు దగ్గరనుంచి ఎడమవైపు శాలివాహన కాలనీ మీదుగా వీరవల్లి రెండు చెరువుల జంక్షన్కు ఒక ఎలైన్మెంట్ రూపొందించామని, ఈ విషయాన్ని ఉన్నతా ధికారుల దష్టికి తీసుకువెళ్ళి త్వరలోనే ఆర్ఓబి నిర్మాణానికి టెండర్లు పిలవటానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. హనుమాన్ షుగర్స్ మాజీ ఛైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్, సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మృతుని కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాగోలలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శ్రీపతి వెంకటేశ్వ రరావు పార్థివదేహాన్ని బుధవారం యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కర్రిముల్లా సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సందర్భంగా యద్దనపూడి మధు మాట్లాడుతూ మతుడు వ్యవసాయ కార్మికుడు కావున కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుని భార్యకు విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించాలని కోరారు.

న్యాయ సేవా శిబిరానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : న్యాయ సేవ శిబిరానికి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సజావుగా పూర్తి చేయాలని జిల్లా న్యాయ సేవా సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకష్ణయ్య జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని న్యాయస్థానాల సముదాయం లోగల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి జి శ్రీదేవితో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి నూతన న్యాయ సేవా శిబిరం ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ఉదయం 10 గంటలకు పెడన మండలం నందమూరు గ్రామం లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నా మన్నారు. అదనపు ఎస్పి ఎస్ వి డి ప్రసాద్, జిల్లా అగ్నిమాపక అధికారి డి ఏసు రత్నం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్రావు పాల్గొన్నారు.

డాక్టర్ రాళ్లపల్లి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : డాక్టర్ రాళ్ళపల్లి వెంకట లక్ష్మణ స్వామి(చిన్నాపురం డాక్టర్) పుట్టినరోజు సందర్భంగా మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ లక్ష్మణస్వామి వైద్యశాలకు వెళ్లి జన్మదిన శు భాకాంక్షలు తెలిపి 40 వేల మొక్కలను అందించారు. అనంతరం డాక్టర్ చేతుల మీదుగా మొక్కల రకాలను తెలిపే గోడపత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాళ్ళపల్లి మాట్లాడుతూ మొక్కే మానవ మనుగడకు ఆధారమని, ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని సూచించారు. లక్ష మొక్కలను పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకు న్నామని అన్నారు. రానున్న రోజుల్లో పట్టణం నలుమూలల ప్రయాణికులు వేచి ఉండుటకు 4 బస్ షెల్డర్స్ నిర్మిస్తామని అన్నారు బండి రామకష్ణ మాట్లాడుతూ ప్రజల డాక్టర్ గా పేరుగాంచిన చిన్నాపురం డాక్టర్ (రాళ్లపల్లి వెంకట లక్ష్మణస్వామి) అతి తక్కువ ఫీజుతో పేద ప్రజలకు వైద్యం అందించి పేదవారి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. జిల్లా నలుమూలల నుంచి పురుగుమందు తాగిన బాధితులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడి పునర్జన్మ కల్పించారని అన్నారు. సెప్టెంబర్ 2 పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం నుండి సోమవారం వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టామని బండి రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, కాట్రం నాంచారయ్య, కొండా మేస్త్రి బీరం సుదర్శన్, వెంకటేశ్వరరావు కూనపురెడ్డి ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల వివరాలు తెలియజేసే పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే చర్యలు

- డిఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతాబాయి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద పని చేసే నెట్వర్క్ ఆసుప త్రులలో రోగుల నుంచి డబ్బులు వసులు చేసినట్లు రుజువు ఐతే ఇకపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి అన్నారు. జిల్లా కలక్టర్ సూచనలు మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా క్రమశిక్షణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కొన్ని ఆసుపత్రులలో రోగ నిర్ధారణ నిమిత్తం డాక్టర్ "ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులైన రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, అవి నిర్ధారించి డీడీసీ కమిటీలో విచారణ జరిపి బాధ్యులైన యాజ్యమానానికి జరిమానా విధిస్తామన్నారు. ఇకపైన రోగ నిర్ధారణ నిమిత్తం రుసుం ఏ ఒక్క నెట్వర్క్ ఆసుపత్రిలో వసూలు చేసినట్లు తెలిసినా యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని, ఇది మరల పునరావతం కాకూడదని ఆదేశించారు. నెట్వర్క్ ఆసుపత్రులలో సీసీ కెమెరా ఆఫ్‌లో ఉండరాదని అన్నా రు. ఇకపై ఏటువంటి ఫిర్యాదులు అయినా డయల్ యువర్ సీఈఓ కార్యక్రమంలో భాగంగా నేరుగా వైద్య సేవ సీఈఓ లక్ష్మీశాకు ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఫిర్యాదులు చేయ వచ్చని తెలిపారు. అలాగే వైద్య మిత్రలు తమ పని విషయంలో ఎటువంటి అలసత్వాం ప్రదర్శిం చరాదన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ కుమార్, కమిటీ సభ్యులు డా కేశవ కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ గీతబాయి

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం పట్టణంలోని బిసి కాలనీలో అంకాలమ్మ గుడి ప్రతిష్ఠ సందర్భం గా అన్నదాన కార్యక్రమానికి టిడిపి మైలవరం నియోజకవర్గ తెలుగు యువత నాయకులు లంక లితీష్ రూ.10 వేలు బుధవారం ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా లితీష్ మాట్లాడారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి అవార్డు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నో సంవత్సరాల నుంచి అనాథ పిల్లలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమెకు మదర్ థెరిసా జాతీయ అవార్డు - 2024 లభించింది. కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని చిరివెళ్ల కృపావతి కి అరుదైన గౌరవం దక్కింది.

మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మదర్ థెరిసా జయంతి సందర్భంగా నగరంలోని గాంధీ నగర్ హనుమంత రాయ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. రెడ్డిగూడెం మండలం కుదప జడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లిష్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృపావతి ప్రతి ఏటా అనాథాశ్రమంలో పిల్లలకు ఆహారం, వారికి కావలసిన సామగ్రి అందిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన మదర్ సర్వీస్ సొసైటీ అవార్డు ప్రదానం చేసి కృపావతి దంపతులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించింది. కృపావతి బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది ఉత్తమ విద్యాబోధన చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు, ఇప్పుడు మదర్ థెరీసా జాతీయ అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులు సమాజ సేవపై తనకు మరింత బాధ్యత పెంచాయని తెలిపారు. సేవా కార్యక్రమాలను తన తల్లిదండ్రుల నుంచి అలవర్చుకున్నట్లు చెప్పారు.

అన్నవరంను సందర్శించిన అధికారి

జగ్గయ్యపేట: మండల ప్రత్యేక అధికారి జి.మహేశ్వరరావు బుధవారం మండలంలోని అన్నవరం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ (ఎం.పి.యు.పి) స్కూల్‌ను సందర్శించి స్కూల్ అటెండన్స్ రిజిస్టర్, అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులు అందరూ ప్రతి రోజు స్కూల్ యూనీఫార్మ్‌ను ధరించుకొని హాజరుకావాలని, స్కూల్‌లో నాడు-నేడు పనులను పరిశీలించి, స్కూల్‌లో మొదటి అంతస్తు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేసింది. గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న సిసి రోడ్లు, డ్రెయినేజీలను పరిశీలించి మరో ఇద్దరు పారిశుధ్య కార్మికులను నియమించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. గ్రామంలో డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న వ్యక్తిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. గ్రామంలోని సబ్ సెంటర్‌ను పరిశీలించి జ్వరంతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో మాట్లాడి పద్యాలను చెప్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.నాగరాజు, గ్రామ ప్రత్యేకఅధికారి సువర్ణ, టి.శివాజీ, హౌసింగ్ డిఇఇ, పంచాయతీ కార్యదర్శి బి.శివాజీ, గ్రామ సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు, మండల వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో ఖాళీ ఇళ్ల స్థలాలను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు, హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి అంబారుపేట ఐతవరం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇల్లు ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకట్రావమ్మ, పలు శాఖల అధికారులు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

72 అడుగుల మహాగణపతి నమూనా ఆవిష్కరణ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపి కేశినేని శివనాథ్, డూండీ రాకేష్

ప్రజాశక్తి - భవానీపురం : డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో 72 అడుగుల శ్రీ విజయ మహాగణపతి మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి ప్రశంసించారు. బుధవారం విజయవాడ విద్యాధరపురంలోని లేబర్ కాలనీ గ్రౌండ్‌లో నుండి డూండీ గణేశా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 72 అడుగుల శ్రీ విజయ మహాగణపతి విగ్రహాన్ని మంత్రి రామనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన ఆహ్వాన పత్రికను మంత్రి రామనారాయణ రెడ్డి, ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎనిమిది ప్రముఖ దేవాలయాల నుండి కల్యాణోత్సవ విగ్రహాలను ఇక్కడకు తీసుకువచ్చి ప్రతినిత్యం కళ్యాణాలను నిర్వహిస్తామని ప్రకటించారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, డూండీ గణేశ సేవా సమితి నిర్వాహకులు డూండీ రాకేష్, టిడిపి నాయకులు ఎం.ఎస్.బేగ్, రాజు సోలంకి, వివికె. నరసింహారావు, వక్కలగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులు

విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మైలవరం : విద్యుత్తు ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో ధరల పెరుగుదలకు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సిపిఎం నాయకులు రావూరి రమేష్ బాబు, సిహెచ్.సుధాకర్‌లు పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యమంలో అమరవీరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిల ఫోటోలకు స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాలపై అధికంగా విద్యుత్ భారాలుమోపుతున్నారని దీంతో పేదప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద ప్రజల అభివృద్ధిని ప్రభుత్వాలు మరిచి కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు లబ్ధి చేకూరేలా విధానాలు తీసుకొస్తున్నారని విమర్శించారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుదామని ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సంధిపం ఇస్సాక్, రావుల సుబ్బారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టైలర్ మెమోరియల్ హైస్కూల్ 1994-95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. విజయవాడ చిట్టినగర్ ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఈ వేడుకను నిర్వహించారు. 29 ఏళ్ల తర్వాత స్నేహితులు ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగానికి గురయ్యారు. కొంతమంది విద్యార్థులు తమతో లేకపోవడాన్ని తలుచుకొని బాధను వ్యక్తం చేశారు. అప్పటి ఉపాధ్యాయులు విచ్చేసి విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తమతోపాటే చదువుకున్న డాక్టర్ కొమ్ము జాన్ రాజు మిత్రుడు వెంట్రీ లాక్విజం షో చేసి స్నేహితులు అబ్బురపరిచారు. విద్యార్థులంతా తమ ఆటపాటలతో చిన్నతనాన్ని గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్న చిన్న పోటీలు పెట్టుకొని బహుమతులు అందజేసుకున్నారు. చివరగా తామంతా కలిసి దిగిన గ్రూప్ ఫోటోను వెంటనే ఫ్రేమ్ చేయించుకొని ఆ ఫ్రేమ్‌తో ఫంక్షన్ నుంచి బయటకు వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు మాదాసి వెంకన్న, రేమల్లి కిషోర్ కుమార్, రాచర్ల ప్రకాష్, రేడపొంగు చంద్రశేఖర్, చెవుల మురళి, గాలి విజయ్ కుమార్, పాతర్ల విజయ, పలిశెట్టి సాయిలక్ష్మి నిర్వహించారు.

1 నుండి పశు గణన సర్వే

ప్రజాశక్తి - నందిగామ : సెప్టెంబర్ 1 నుండి నందిగామ సబ్ డివిజన్ పరిధిలో పశు గణన సర్వే చేస్తున్నామని నందిగామ పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పశుగణన సర్వే ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో పశువైద్య సిబ్బంది సెప్టెంబర్ 1 నుండి ఎన్ని పశువులు ఉన్నది లెక్కించనున్నట్లు తెలిపారు. గేదెలు, ఆవులు, కుక్కలు, కోతులు, పిల్లులు, మేకలు తదితర పశువులను లెక్కించి ఉన్నతాధికారులకు నివేదిక పంపటం జరుగుతుందని తెలిపారు. పశువులకు సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, ముఖ్యంగా గాలి కుంటు వ్యాధి రాకుండా 1.17లక్షల టీకాలు వేసినట్లు తెలిపారు. 4-8 నెలల దూడలు ఈసుపోకుండా వ్యాక్సిన్ వేయిస్తున్నట్లు తెలిపారు. నందిగామ సబ్ డివిజన్ పరిధిలో పశువైద్య సిబ్బంది కొరత లేదని తెలిపారు. మండల పశువైద్య అధికారిగా జి.వెంకట్రావు నియమితులయ్యారని తెలిపారు.

సాధారణ బదిలీలు ఇలా

ప్రజాశక్తి - గంపలగూడెం : సచివాలయ వ్యవస్థకు సాధారణ బదిలీల ప్రక్రియ ఈనెల 23న మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో భాగంగా 19 నుండి 27వ తేదీ వరకు అభ్యర్థుల బదిలీలపై ఆన్‌లైన్‌లో అర్జీల సేకరణ జరిగింది. గంపలగూడెం మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ వ్యవస్థను పరిశీలిస్తే 147 మంది వివిధ కేటిగిరీలకు చెందిన ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. మండల వ్యాప్తంగా డిజిటల్ అసిస్టెంట్లు 16 మందికి గానూ ఇద్దరు మండలాన్ని దాటిపోయే పరిస్థితులున్నాయి. 1 నుండి 5 గ్రేడ్లకు చెందిన 20 మంది కార్యదర్శులకు గానూ ఆరుగురు బదిలీపై వెళ్లనున్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు (ఎంఎస్కే)లు మొత్తం 16 మందికి గానూ ఇద్దరు ఈ బదిలీల్లో ఉన్నారు. గ్రామ సర్వేయర్లు మొత్తం 11 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండగా, అందులో ఇద్దరు మండలాన్ని దాటిపోతారు. విఆర్ఒలు మండల వ్యాప్తంగా 19 మంది అవసరం కాగా, 17 మంది పనిచేస్తున్నారు. అందులో ఏడుగురు బదిలీలకు సుముఖత చూపారు. మండల వ్యాప్తంగా 13 మంది ఇంజినీరింగ్ సహాయకులుండగా, ఐదుగురు లెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తం మీద 24 మంది మండలం నుండి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు బదిలీపై వెళ్లనుండగా, మండలానికి వచ్చేవారు ఎందరు.? అన్నది ప్రశ్నార్థకం. ఇప్పటివరకు గ్రామాల్లో ఉన్న ఉద్యోగ వ్యవస్థ సరిపోనందున ఇబ్బందులు పడ్డ ఈ పరిస్థితుల్లో రానున్న కాలం మరింతగా పరిపాలనలో సమస్యలు ఉంటాయని ఉద్యోగులు వెల్లడిస్తున్నారు.

బదిలీల నిలిపివేత : మండలంలోని విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ, ఉద్యాన వన శాఖలతో పాటు పశుసంవర్ధక శాఖ, ఎఎన్ఎంలకు బదిలీలు లేవంటూ ప్రభుత్వం అత్యవసర ఉత్తర్వులు రావడంతో సదర ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. రెవెన్యూ వ్యవస్థలు ముఖ్యులైన తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్‌లు కూడా, ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎవరు ఉంటారు ఎవరు పోతారు అన్న విషయం 29, 30 తేదీల్లో జరగనున్న కౌన్సిలింగ్‌లో తేలిపోతుంది.

కేశఖండన శాల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయంకు సంబంధించి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్.సత్యనారాయణ దుర్గ ఘాట్ వద్ద దేవస్థానం వారు నిర్మించదలచిన కేశఖండన శాల యొక్క ప్లాన్స్‌ను, సబ్-వేను ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ శేఖర్, ఆర్‌జేసి (ఎస్టేట్స్) ఆజాద్, డెప్యూటీ ఇఒ లీలా కుమార్, ఈఈ గంగయ్య, ఆలయ ఈఈలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఈ రవీంద్ర, ఏఈఈ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - విసన్నపేట : కౌలు రైతులకు గుర్తింపు కార్డు పూర్తిస్థాయిలో కార్డులు అందజేసి వారికి ఇ క్రాఫ్ట్, బ్యాంకు నుంచి రుణాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విస్సన్నపేట మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ కార్యదర్శి పులిబల్ల ఏడుకొండలు విస్సన్నపేట మండల తహశీల్దార్ కళ్యాణ్ లక్ష్మి కలిసి బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఏడుకొండలు మాట్లాడుతూ సార్వ పంటను పూర్తిస్థాయిలో నమోదు చేసి రైతుతో సంబంధం లేకుండా కౌలు కార్డులు మంజూరు చేసి కౌలు రైతుల్ని ఆదుకోవాలని ఇక్రాఫ్ట్ కూడా నమోదు చేయాలని తెలిపారు. అగ్రికల్చర్ విఆర్ఒలు బాధ్యత తీసుకోవాలని ఏడుకొండలు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

జగ్గయ్యపేట: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ తెలిపార్ను. బుధవారం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో మల్కాపురంలో మునేరు వెళ్ళు మార్గంలో గోయి తీయించి ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మధుమేహంపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : డయాబెటిక్ రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డయాబెటిస్ మెల్లిటస్ పురుతో గ్లైసెమిక్ హ్యాపీనెస్ కార్యక్రమం ద్వారా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించామని కార్యక్రమం ఇన్‌ఛార్జి కె.వర ప్రసాద్ తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో బుధవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణా నిపుణుల అభిప్రాయాన్ని తీసుకుని పెద్ద ఎత్తున గ్లైసెమిక్ హ్యాపీనెస్ స్కేల్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. డయాబెటిస్ మిల్లిటస్‌తో జీవిస్తున్న రోగులకు గ్లైసెమిక్ హ్యాపీనెస్ అనే కాన్సెప్ట్‌పై డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో ప్రముఖ ఎండోక్రైనాలజిస్టులు, డయాబెటాలజిస్టులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డులో కూడా స్థానం సంపాదించినట్లు తెలిపారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి

• విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభల్లో వక్తలు

గన్నవరంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 2000 సంవత్సరం ఆగస్టు 28వ తారీకు హైదరాబాద్‌లోని బషీర్బాగ్ విద్యుత్ సంస్కరణ వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలో అప్పటి టిడిపి ప్రభుత్వం విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో ముగ్గురు అమరులయ్యారు. ఆనాడు ప్రాణాలర్పించిన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌లకు నివాళులర్పిస్తు బుధవారం జిల్లాలోని పలుచోట్ల విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలు జరిగాయి. ఈ సభల్లో పలువురు నాయకులు పాల్గొని అమర వీరుల చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు.

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ అమర వీరుల పోరాట స్పూర్తితో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వ్యతిరేక ఉద్యమం చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు హెచ్చరించారు. విద్యుత్తు అమర వీరుల సంస్మరణ సభ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక రేవతి సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తు 2000 సంవత్సరంలో జరిగిన పోరాటం ఫలితంగా తర్వాత వచ్చిన ప్రభు త్వాలు విద్యుత్ చార్జీలు పెంచడానికి సహసించ´లేద న్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చెప్పడంతో విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్ల బిగించటం, వ్యవసాయ మోటార్లకు మీటర్ల ఒప్పందాన్ని, అమలు చేయడానికి పూనుకుం దన్నారు. అందులో భాగంగానే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ షరతులకు లొంగి ఐదేళ్లలో ప్రజల కళ్ళు కప్పి విద్యుత్తు రంగాని ముక్కలుగా ముక్కలుగా చేసి 32 వేల కోట్ల రూపాయలు బారన్ని ప్రజలపై మోపిందన్నారు. అలాగే ఎన్నికల ముందు విద్యుత్ సంస్కరణలను తాను వ్యతిరేకి స్తున్నానని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తర్వాత స్మార్ట్ మీటర్ల బిగించడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఎన్నికలు ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ వ్యతిరేకించాలని స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని నిర్మించుకోవాలని లేదంటే 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ఉద్యమం మరోసారి చవి చూడాల్షి వతుందని హెచ్చరించారు. సిపిఐ పార్టీ జిల్లా నాయకులు మోదుమూడి రామారావు, సిపిఐ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం పిలుప్, సిపిఎం నగర కార్యదర్శి బూర.సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. పోలి నాయుడు, సిహెచ్ జయ రావు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఒడుగు లక్ష్మి, సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ఎండి యూనస్, ఈడే రామారావు, ఎన్ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గన్నవరం** : కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న స్పాట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. దీనికి సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించి మాట్లాడారు.ప్రభుత్వం చాప కింద నీరులా స్పాట్ మీటర్లను పెట్టిస్తుందన్నారు. అదే జరిగితే ఫోన్ రీఛార్జ్ చేసుకున్నట్లుగానే విద్యుత్ కూడా రీఛార్జి చేసుకో వాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కొత్త పాలకులు మళ్ళీ కరెంట్ భారలు వేయడానికి సిద్ధం జేస్తున్నట్లు చెప్పారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెప్పారు. సిపిఐ నాయ కులు జోషి, వామపక్ష నాయకులు అనుమోలు వెంకటే శ్వరరావు, విజయరావు, రంగారావు, తాతబాయి, ఏసు దాసు, మీరా ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా వీరాస్వామి, తిరివీధి సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడులోని మండేపూడి నాగభూషణ రెడ్డి భవన్‌లో విద్యుత్తు అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కృష్ణజిల్లా కమిటీ సభ్యులు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి నరేష్, మండల కమిటి సభ్యులు శివశంకర్, కుమారి, జాన్మోజస్, మరియాదాసు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు** : తాడిగడప మున్సిపాలిటీ కార్మిక నగర్-2లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన వీరులకు సిపిఎం సీనియర్ నాకులు నారిన వెంకట్రావు ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాత లక్ష్మి, సిపిఎంనాయకులు పుసులూరు సత్యనారాయణ, సిహెచ్ ప్రసాద్ మారోజు మనోజ్ బాబు, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు ఉప్పాడ ఈశ్వరి, విసం రవణమ్మ, చిప్ప కోటేశ్వరమ్మ, ముద్ర పోయిన దుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిగడపలో తాడిగడప మున్సిపాలిటీ కార్మికులు అమరవీరుల చిత్రపటానికి సిఐటియు నాయకురాలు ధనశ్రీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి యు త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకురాలు విజయ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకు రాలు బుజ్జులు, కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ సుందరయ్య భవనంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బషీర్‌బాగ్ కాల్పుల్లో మృతిచెందిన అమరుల చిత్ర´పటాలకు సిపిఎం నాయకులు పూలమాలలతో నివాళు లర్పించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఏసు పోగు శేషయ్య, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, సిపిఎం పట్టణ నాయకులు చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు రేపాని కొండ, బొంతు వెంకటేశ్వ రరావు, అరుణ, పల్లపు వీరమ్మ, కుమారి, సాహితీ స్రవంతి నాయకులు లంక సురేంద్ర, వెంకటేశ్వరరావు, ది కష్ణా జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మొహిద్దీన్ భాష, రెడ్డి నాగరాజు, అన్నమనేడు వెంకటరమణ, ఎస్ కే రహమాన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మూడేళ్ల నారాయణ, సాహితీ స్రవంతి నాయకులు జె కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు శ్రామిక భవనంలో విద్యుత్ పోరాట అమరవీరుల చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, పట్టణ కమిటీ సభ్యులు పడాల లక్ష్మణరావు, బి కీర్తి, వి.లక్ష్మణ్ రావు మహిళలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్లో విద్యుత్ అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ గోష్, గౌరిశెట్టి నాగేశ్వరరావు, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కష్ణ, నాగిశెట్టి చంద్రశేఖర్, వంగల రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లిలోనిప్రధాన సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు అమరవీరుల సంస్మరణరణ సభ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, సిఐటి సీనియర్ నాయకులు వెనిగళ్ళ వసంతరావు, జిల్లా సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, ఎస్. బాలచంద్రుడు, కలపాల దానయ్య, బళ్లా వెంకటేశ్వరరావు, బద్రు, గోళ్ళ సాంబశివరావు, పెయింటర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి మాదాల వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గుడ్లవల్లేరు భాద్యు లు బి.వి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల యాకోబు అధ్యక్షత వహించారు. అంగన్వాడీ ,ఆశ, మిడే మీల్స్ ఉపాది మేట్ లు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

చల్లపల్లిలో...

బంటుమిల్లిలో...

ఉయ్యూరులో...

పెనమలూరులో...

గుడ్లవల్లేరులో..

అల్లాపురంలో మంచినీటి ట్యాంకు శుభ్రం

ప్రజాశక్తి-గన్నవరం : అల్లాపురం గ్రామంలో ఆరోగ్య శాఖ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి ట్యాంక్ క్లీనింగ్ బుధవారం చేశారు. డ్రైనే జీల్లో పూడికలు తీయిం చారు. ఆరోగ్యశాఖ కార్య కర్తలు శ్రీదేవి, ఉప సర్పంచ్ శివప్రసాద్ పర్య వేక్షిం చారు. పంచాయితీ పరిధిలో డ్రైనేజీలన్నీ పూడికలు తీసి శుభ్రం చేస్తున్నట్లు సర్పంచి వెంకన్న బాబు తెలిపారు.

ట్యాంకు శుభ్రం చేస్తున్న కార్మికుడు

కృష్ణాపురంలో 'పొలంబడి'

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులు సేంద్రియ ఎరువుల వాడకంతో పాటు నేల సంరక్షణ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పమిడిముక్కల వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని బుధవారం మేడూరు, కృష్ణాపురంలో గ్రామాలలో పొలంబడి నిర్వహించారు. ఈ సంద´ర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో నీరు ఎప్పటికప్పుడు నిల్వ ఉండే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుపుమొక్కల ఏరివేతతోపాటూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి శాస్త్రవేత్తలు చౌదరి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి

గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామాల్లో పెరిగిపోతున్న జ్వరపీడితుల సంఖ్యను అదుపు చేయటానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు కోరారు. బుధవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ సీజనల జ్వరాలు,డెంగ్యూ, లాంటివిరోజు రోజుకు బాగా ప్రభలి ప్రజలు అనేక ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు. జిల్లా డియం అండ్‌హెచ్ఓ అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వైద్యం అందడంలేదని ప్రజలు చెబుతున్నారని, దానిని అదునుగా భావించి పేదలను ప్రైవేటు ఆసుపత్రులు నిలువుదోపిడీ చేస్తున్నాయన్నారు. కాబట్టి గ్రామ గ్రామన మెడికల్ క్యాంపుల్ పెట్టి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు. ప్రతిపేటలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, మెడికల్ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే చేయించి జ్వరంబారిన పడిన వారిని గుర్తించి వైద్యం అందించాలన్నారు.

ఆదాయాన్ని బట్టి ఖర్చు చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి గృహిణి తమ కుటుంబ ఆదాయాన్ని బట్టి ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుందని ఫైనాన్స్ కౌన్సిలర్ (ఎఫ్ఎల్‌సి) శ్రీరామ్ తెలిపారు. గురువారం స్థానిక ఐకెపి కార్యాలయంలో నాబార్డు సౌజన్యంతో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో శ్రీరామ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి కుటుంబానికి వచ్చే ఆదాయ వనరులను బట్టి ఖర్చు చేస్తూ, భవిష్యత్తు కార్యక్రమాలకు కూడా వినియోగించే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వివరించారు. అవసరమైన వస్తువును అప్పుచేసి కొనుగోలు చేయడం కాదని, దానికి అంచనాలు తయారు చేసి తగిన కాలంలో కొనుగోలు చేసేందుకు తగిన సొమ్మును సమకూర్చుకోవాలని తెలిపారు. బ్యాంకు మేనేజర్ సాయి ప్రదీప్, ఎపిఎం కె.రాంబాబు వివిధ గ్రామాల బుక్ కీపర్లు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డే సెలబ్రేషన్స్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతుపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ప్రిన్సిపల్ పవార్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డే సెలబ్రేషన్స్‌కు విద్యార్థుల తల్లి దండ్రులు హాజర య్యారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు గేమ్స్ నిర్వహించారు. గెలుపొందిన వారికి మెడల్స్ ప్రిన్సిపల్ రమేష్ పవార్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ పవార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి నుండే మొదలవుతుందన్నారు. ఇప్పటి నుండే విద్యార్థులు మెరుగ్గా చదువుకునేలా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రతినెల స్కూలుకు వచ్చి వారు ఏ విధంగా చదువు తున్నారో టీచర్స్‌ని అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారు పేట, ఐతవరం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ఇళ్ల స్థలాలను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబారుపేట ఐతవరం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం, భోజనం పనితీరు పెరటి తోటల పెంపకాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలని ఆమె తెలిపారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి అంబర్‌పేట ఐతవరం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇల్లు ఇళ్ల స్థలాలను వివరాలు తెలుసుకొని ఇళ్ల స్థలాలు నిర్మా ణాలు లబ్ధిదారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ వెంక ట్రావమ్మ, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం లో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ.7.70 కోట్ల ప్రతిపాదనలు పంపి నట్లు నందిగామ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఆకుల హనుమంతరావు (రంగా) పేర్కొన్నారు. బుధవారం గ్రామ సభల ద్వారా నందిగామ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు, డ్రెయినేజీ, షెడ్లు తదితర వాటి నిర్మాణానికి రూ.7.70 కోట్ల వ్యయంతో నిధులు మంజూరుకు ఉన్నతాధికారులకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు.

పుల్లారావు మృతికి నివాళి

ప్రజాశక్తి - వత్సవాయి : సిపిఎం సభ్యులైన కోసూరు కృష్ణ కుమారుడు పుల్లారావు (40) బుధవారం మృతి చెందారు. కోసూరి పుల్లారావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండు రోజులు క్రితం ఆరోగ్యం క్షీణించడంతో విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, బి.రాము, గ్రామస్తులు భాస్కరరావు, మామిళ్ళపల్లి అప్పారావు, కసగాల రమేష్, తదితరులు మక్కపేటలోని స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

లింగాలపాడు ప్రజలకు తాగునీరందించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందిగామ : దాహం కేకలతో లింగాలపాడు గ్రామ ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో నెల రోజులైనా అందని మంచినీరు పట్టించుకోవడం లేదని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో నెల రోజుల నుండి మంచి నీరు సదుపాయం లేదని, గుక్కెడు మంచినీరు కోసం పొరుగు గ్రామాలు వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని, తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మంచినీరు లేక ఉప్పునీరు తాగి ప్రజలు ఫ్లోరైడ్ బారిన పడుతున్నారని తెలిపారు. తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని, గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచాలని, గేదెలు రోడ్ల మీద కట్టేయడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. తక్షణమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు, గోపి నాయక్, లాజర్, వేల్పుల ఏసోబు నాయకులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికులకు భద్రత కల్పించాలి : సిఐటియు

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : పరిటాల పరిధిలో గల క్వారీ కార్మికులకు కనీస భద్రత రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ జాహ్నవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్ మాట్లాడుతూ పరిటాల దొనబండ క్వారీలో తరుచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులు పనిచేయటం జరుగుతుందని, వారికి కనీస సౌకర్యాలు, ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, ఇలాంటి సదుపాయాలు కల్పించాలన్నారు. క్వారీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, రోజువారీ వేతనం రూ.1500 ఇవ్వాలని, వలస కార్మికుల చట్టం అమలు చేసి, క్వారీలో పని చేస్తున్న కార్మికులకి రక్షణ కల్పించాలని సూచించారు. అనుమతులు లేకుండా నడుస్తున్న క్వారీలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం పాల్గొన్నారు.

కళాశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఎన్టీఆర్ కాలేజీ రోడ్డును సిసి రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. కంచికచర్ల మండలంలో పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయాలని, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని దాదాపుగా నాలుగు నెలలు మెస్ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపీ నాయక్, నాయకులు మాధవ్, గోపి, ప్రేమ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెబిఎన్‌లో ముగిసిన 'కాస్మో కయిజ్' ప్రదర్శన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకర్ల భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలను తెలియజేసే నమూనాలు, పలు అంశాలతో కూడిన ప్రదర్శనను 'కాస్మోకయిజ్' పేరుతో నిర్వహించింది. ఈ ప్రదర్శన బుధవారం సాయంత్రంతో ముగిసింది. ఇస్రో నుంచి వచ్చిన వాహనంతో పాటుగా ఆ సంస్థ బందం సహకారంతో రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఆ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు విజయవంతంగా కొనసాగింది. బుధవారం సాయంత్రం ముగిసింది. జిల్లా వ్యాప్తితంగా సుమారు 90 విద్యా సంస్థల నుంచి 11 వేల మంది విద్యార్థులు రెండు రోజుల పాటు ఈ ప్రదర్శనను తిలకించారు. వారికి ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన నమూనాలను గురించి నిర్వాహకులు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ముగింపు సభను పురస్కరించుకొని హిందూ హైస్కూల్స్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన కాస్మోకయిజ్ ప్రదర్శన విజయవంతంగా ముగిసిందన్నారు. ఉపగ్రహాలు, వాటి పనితీరు, వాటి వలన కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై విద్యార్థులు తెలుసుకొని అవగాహన చేసుకున్నారన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభం

జగ్గయ్యపేట : పట్టణంలోని డిపోలో జగ్గయ్య పేట విజయవాడ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లను బుధవారం శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు రాజగోపాల్, డిపో అధికారులు జగ్గయ్యపేట బస్‌స్టేషన్ ఆవరణంలో ప్రయాణికులకు అవసరమైన మంచినీరు, మరుగుదొడ్లు, మంచి నీరు బావి తదితరులు పరిశుభ్రంగా ఉంచాలని ఆర్‌ఒ వాటర్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన మధ్యాహ్న భోజన విరామ గది ఏర్పాటు చేయాలని సూచనలిచ్చి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పేట ప్రజాప్రతినిధులు, హైర్ బస్ ఓనర్లు డిపో మేనేజర్ రఘురామ్, అసిస్టెంట్ మేనేజర్ రజని, ట్రాఫిక్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌ట్రక్టర్ చిలకా నాగేశ్వరరావు, డిపో మేనేజర్ కార్యాలయ సిబ్బంది, డిపో యూనియన్ నాయకులు గంటా. భాస్కర్, ఏ ఆనంద్, కష్టారావు, పసుపులేటి. శ్రీనివాస్, సూపర్వైజర్ లు వాణి, పాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా రమణ బాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా రమణ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణ బాబు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ప్రజల సహకారం కావాలని ఆయన కోరారు. క్లీన్ నందిగామ గ్రీన్ నందిగామ ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. పట్టణంలో సమస్యలపై దృష్టి పెడతానని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతానని తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.

నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు ఎస్ఐగా ఎం. ఎస్.కె. అర్జున్ బుధ వారం బాధ్యతలు స్వీకరిం చారు. ముందుగా తిరు పతమ్మను దర్శించు కున్నారు. అనంతరం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని అన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - మైలవరం : విద్యుత్తు మరమ్మతుల కారణంగా మండలంలోని పుల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మైలవరం ఎఇ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుల్లూరు, దాసులపాలెం, బాడవ, కొత్తగూడెం, మంగాపురం, చిలుకూరి వారి గూడెం, ముసుమల్లి, ములకలపెంట, సీతారాంపురం తండా గ్రామాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అడ్వకేట్ కృష్ణారెడ్డికి పితృవియోగం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానికంగా ఉన్న అడ్వకేట్ అండ్ నోటరీ (లాయర్) గోగిరెడ్డి కృష్ణారెడ్డి తండ్రి వెంకట నర్సారెడ్డి (74) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. వయోభారంతో కొంతకాలంగా బాధపడుతూ, తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం స్వగ్రామమైన గోసవీడులో అంత్యక్రియలు నిర్వహించగా, నేత్రాలను ఖమ్మం నేత్ర ఐ బ్యాంకుకు అందజేసినట్లు వివరించారు. నరసారెడ్డి మృతదేహాన్ని తిరువూరు బార్ అసోసియేషన్ సభ్యులతో పాటు పలు పార్టీల నాయకులు సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా తిరువూరు చిరంజీవి యువత ఆధ్వర్యంలో వాహిని ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ కళాశాలలు, హైస్కూల్స్‌కు చెందిన 180 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు బహుమతులు అందజేశారు.

అశ్రునయనాలతో బంగారమ్మ అంతిమయాత్ర

బోయి బంగారమ్మ అంతిమ యాత్ర దృశ్యం

బంగారమ్మ భౌతికకాయాన్ని ఎన్ఆర్ఐ ఆస్పత్రికి అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాతృమూర్తి, పార్టీ అభిమాని బోయి బంగారమ్మ అంతిమయాత్ర బుధవారం జరిగింది. వన్‌టౌన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలోని స్వగృహం నుండి పంజా సెంటరు సమీపంలోని కృష్ణవేణి క్లాత్ కాంప్లెక్స్ వరకు అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర సాగింది. అనంతరం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం ఎన్ఆర్ఐ వైద్య కళాశాల వైద్య సిబ్బందికి బంగారమ్మ భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు అప్పగించారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రత్యేక అంబులెన్స్‌లో మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆస్పత్రికి తరలించారు. అంతిమయాత్రలో సిపిఎం, సిఐటియు, ఐద్వా, టిడిపి, వైసిపి నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ వారి ప్రత్యేక అంబులెన్సులో బోయి బంగారమ్మ భౌతిక కాయాన్ని ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.

ఆదర్శంగా జీవించిన బంగారమ్మ
సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ

ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ బంగారమ్మ తన భర్త సత్యం ప్రేరణతో సిపిఎం అభిమానిగా మారారన్నారు. ఆదర్శ తల్లిగా బంగారమ్మ నిలిచారని కొనియాడారు. ఆమె భర్త సత్యం పార్టీలో చురుకైన, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, రేకు మట్నా వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా సేవలందించారని తెలిపారు. భర్తతోపాటు ఆమె కూడా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. చదువు అంతగా లేకున్నా కుటుంబాన్ని బాధ్యతగా నడిపారని చెప్పారు. చుట్టుపక్కల ప్రజలను పార్టీ కార్యక్రమాలకు కదలించేవారని, భర్తకు సహాయకారిగానే కాకుండా మొత్తం కుటుంబాన్ని పార్టీ సభ్యులుగా తయారు చేయటంలో తనవంతు పాత్రను పోషించారని తెలిపారు. పెద్ద కుమారుడు సత్యబాబు పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేయించటంలో ఆమె పాత్ర కీలకమన్నారు. కుమార్తె లీలా సుందరి లెక్చరర్‌గా పనిచేస్తూ, జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులుగా ఉన్నారన్నారు. మరో కుమారుడు రవి 'ప్రజాశక్తి'లో పనిచేస్తున్నారని తెలిపారు. మిగిలిన కుమారులు, కోడళ్లు సిఐటియు సభ్యులుగా ఉంటూ ఆయా కార్మిక సంఘాల్లో పనిచేస్తున్నారని చెప్పారు. భర్త తరుపు కుటుంబాలను కూడా హక్కున చేర్చుకుని వారికీ పెద్ద దిక్కుగా నిలిచారని తెలిపారు. అంతిమయాత్రలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు కె.శ్రీదేవి, యువి.రామరాజు, ఇ.వి. నారాయణ, కె.సూరిబాబు, ఎం.కొండా రెడ్డి, గాదె కొండారెడ్డి, పి.రాజు, పి.నాగు, బి.మల్లేశ్వరరావు, కుండనాల శేషమణి, విక్రం లక్ష్మీ, దొంతి వెంకట రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గాదె ఆదిలక్ష్మీ, పిళ్లా రాంబాబు, సాయిబాబు, వైసిపి పశ్చిమ ఇన్చార్జి షేక్ ఆసీఫ్, టిడిపి 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 50వ డివిజన్ నాయకులు కొప్పుల గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఇంకా సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పివి.ఆంజనేయులు, కోట కళ్యాణ్, కృష్ణ, నాగేంద్ర ప్రసాద్, ఎ.వెంకటేశ్వరరావు, కమల, ఎం.సీతారాములు, కె.శ్రీనివాస్, కారసాల శ్రీనివాసరావు, వెంకశ్వరరావు (చౌదరి), పి.దుర్గారావు, అమరేంద్ర, నాగ దుర్గారావు, బోయి వెంకట రమణ, చిల్లా వెంకట రెడ్డి, వైసిపి నాయకులు కంప గంగాధర రెడ్డి తదితరులు ఆమె భౌతికకాయన్ని సందర్శించి నివాళులర్పించారు.

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు, పక్కన డివి కృష్ణ

ఎంఎల్ఎ బుద్ధప్రసాద్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ బాలాజీ

వినూత్న విధానాలతో రైతులు ఆదాయం పెంచుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉత్పత్తిలో పెరుగుదల విలువ జోడింపు వినూత్న విధానాల అవలంబించడం ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులు అత్యధిక ఆదాయం పెంపుదలకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించేందుకు గాను బుధవారం అవనిగడ్డ నియోజకవర్గం స్థాయి కార్యశాల అవనిగడ్డ రెవెన్యూ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా తయారుచేసిన యాక్షన్ ప్లాన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ ఉద్యానవన ఆక్వా పశు సంవర్ధక అంశాలపై ఆదర్శ రైతులు తమ సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకతి వ్యవసాయ విధానం గురించి కలెక్టర్ వివరిస్తూ ఈ విధానం అవలంబించడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. ఆక్వా రంగం అభివద్ధికి చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ రైతుల సూచనలను కూడా తీసుకున్నారు. పరిశుసంపద పెరిగేందుకు గోకుల్ షె డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, రాబోయే ఐదేళ్ల కాలంలో జిల్లాలో వచ్చే వివిధ రంగాల నుండి వచ్చే దిగుబడులు ఆదాయం 15 శాతం పెంచాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, సి పి ఓ జి గణేష్ కష్ణ, డ్వా మా పిడి జివి సూర్యనారాయణ, జీరో బెస్ట్ నాచురల్ పా ర్మింగ్ జిల్లా అధికారి పార్థసారథి, మార్క్ ఫెడ్ డి ఎం మురళీ కిషోర్ అధికారులు పాల్గొన్నారు

'గోరువెచ్చని సూర్యుడు' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు సాహిత్య సాంస్కృతిక విభాగాలలో దివిసీమకు ప్రత్యేక స్థానం ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం క్షేత్రంలో దివిసీమ సాహితీ సమితి గాంధీ క్షేత్రం కమిటీ దివిసీమ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు కవి జి సూర్యనారాయణ రచించిన 'గోరువెచ్చని సూర్యుడు' తొలి కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. దివిసీమ సాహితీ సమితి ప్రతినిధి డాక్టర్ గుడిసే విష్ణు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు పుస్తక ఆవిష్కరణ చేసి ముఖ్య అతిథి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్కు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సాహితీ సౌరభాలు పరిమళించే దివిసీమలో సాహిత్య పరిమళాలు ఉగాదిస్తూనే ఉన్నాయని కవి సూర్యనారాయణ నిరూపించారన్నారు. రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్ పుస్తక సమీక్ష చేశారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు సీనియర్ జర్నలిస్ట్ దీవి సారంగపాణి రచయితలు కవులు పండితులు సాహితీ మిత్రులు అభిమానులు పాత్రికేయులు పాల్గొన్నారు

సుప్రియ టైలర్స్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎండిఓ ఆఫీస్ కు వెళ్లే రోడ్ లోని సుప్రియ టైలర్స్‌లో బుధవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. రెండు లక్షల విలువైన దుస్తులు,, కుట్టుమిషన్లు కాలిపోయాయి. అర్ధరాత్రి తర్వాత విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో లోపల మంటలు వ్యాపించాయని చెప్తున్నారు. రాత్రి మూడు గంటల సమయంలో గమనించిన ఇంటి యజమాని వెంటనే అగ్నిమాపక కేంద్రం కు ఫోన్ చేయడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. షాపు యజమాని వెంకట్రావు సమాచారం మేరకు రెండు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందని చెప్తున్నారు.

ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు ధైర్యంగా ఉండి ఎలా బయటపడాలో ఆలోచన చేయాలని ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ వీవీఎన్ ప్రసన్న కుమార్ తెలిపారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో విజయవాడకు చెందిన ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో టీమ్ కమాండర్ ఇనస్పెక్టర్ పింటు నంది ఆధ్వర్యంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ రిస్క్యూ సిబ్బంది శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామాలకు చెందిన ప్రజలకు ప్రకతి విపత్తులపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తుఫాన్లు, వరదలు, ప్రమాదాలు, భూకంపాలు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలకు ఎలా వెళ్లాలి, ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం, ఇతరులను రక్షించడం పై అవగాహన కల్పించారు. సహ కోల్పోయిన, నీటిలో కొట్టుకుపోతున్న, అగ్ని ప్రమాదం సమయంలో తక్షణం తీసుకోవాల్సిన చర్యలను, సీపీఆర్ చేసే విధానం ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ టీమ్ సభ్యులు విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలసి ప్రదర్శన చేసి చూపించారు. తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, మొవ్వ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ చప్పిడి చిట్టి బాబు, రీసర్వే డీటీ పుప్పాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో పురుగులు

ఎంఇఒకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన విద్యార్థిని గీతిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినలేని విధంగా ఉందంటూ విద్యార్థులు ఆరోపించడంతో దీనిపై మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు తనపై దౌర్జన్యం చేసేందుకు ప్రయత్నం చేశారని విద్యార్థిని గీతిక అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు ఎంఈఓ, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు. ఆ పాఠశాలకు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ అయిన రాజులపాటి నిఖిల్ కుమార్తె అయిన గీతిక పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. మధ్యాహ్న భోజనంలో పురుగులు, వెంట్రుకలు వస్తున్నాయని అదేవిధంగా కుళ్ళిపోయిన గుడ్లను ఉడకబెట్టి తమకు అందజేయడంతో వాటిని తినలేక పోతున్నామని, దానిని తీసుకెళ్లి డస్ట్ బిన్‌లో వేయవలసి వస్తుందని ఆరోపించారు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబును వివరణ కోరగా మధ్యాహ్న భోజనంలో ఎటువంటి లోపం లేదనిచ తామంతా విద్యార్థులకు సక్రమంగానే భోజనం అందజేస్తున్నామన్నారు. కాగా డస్ట్‌బిన్‌లో కుళ్ళిపోయిన కోడిగుడ్లు ఉండటాన్ని పిల్లలు పారేసిన గుడ్లు ఉండటాన్ని ప్రశ్నించగా ప్రతిరోజు గుడ్డు తినేందుకు పిల్లలు ఆసక్తి చూపడం లేదంటూ తెలిపారు. కాగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు భాగ్యలక్ష్మి కాగా ఆమె కాకుండా మరొకరు భోజనాన్ని అందజేస్తున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నిఖిల్, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : ఉపాధ్యాయ వృత్తిలో సమున్నతమైన జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన ఎం.శ్రీనివాస్‌ను బుధవారం స్థానిక ఎస్‌పి.స్. పాఠశాలలో ఎస్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు టి.ఎం. ఈ.రాణి, పి.ఎల్.నరసమాంబ, పి.ఎల్.స్రవంతి, జి. సంధ్య, ఎం.ఉమామహేశ్వరరావు, ఎస్.టి.యు. జిల్లా, పట్టణ శాఖ సభ్యులు పి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థుల పట్ల స్నేహపూర్వక వాతావరణం కల్పించడం కోసం ప్రారంభించిన ర్యాగింగ్ రూపం మార్చుకుని భూతంలా మారిందని, ఎవరైనా దాని జోలికి వెళితే జైలుకి పోవడం ఖాయం అని డీఎస్పీ ఎండి అబ్దుల్ సభాన్ హితవు పలికారు. కృష్ణా విశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చిన ర్యాగింగ్, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అనేవి నేరమని, ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్ పాల్పడితే ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ - 1997 ప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని అన్నారు. ర్యాగింగ్ ఒక విష సంస్కతి దానికి అందరూ దూరంగా ఉండాలని, ఒకసారి కేసు నమోదు అయితే వారి భవిష్యత్తు కోల్పోతారని అన్నారు. కాబట్టి కళాశాలలో సీనియర్లు జూనియర్ లు అని తేడా లేకుండా స్నేహపూర్వకంగా మెలగాలని అన్నారు. తరగతి కుటుంబాల నుండి ఎక్కువ విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితులలో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్న విషయాన్ని గమనించి క్రమశిక్షణతో భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. సెంట్రల్ అడినిస్ట్రేటర్ పంచాంగం అర్తిష్మ, ఆర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి అబ్దుల్ సభాన్

30న సుద్దాల అశోక్ తేజ 'శ్రమకావ్యం' గానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కష్టజీవుల ఐక్యతే లక్ష్యంగా సంపద సృష్టించే వర్గం కోసం ప్రముఖ సినీ గేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ రచించిన 'శ్రమకావ్యం' గానం ఈనెల 30వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుందని జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు తెలిపారు. విజయవాడ బాలోత్సవ భవన్లో బుధవారం 'శ్రమకావ్యం' పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఎసి ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ తన పాటలు, వచనంతో ప్రసంగిస్తారని తెలిపారు. ఇది టివిలు, సెల్‌ఫోన్లలో వస్తున్న ఛాందస భావాలకు వ్యతిరేకంగా అభ్యుదయ భావజాలాన్ని సృష్టించే అద్భుత కావ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక గౌరవాధ్యక్షులు అరసవిల్లి గిరిధర్, అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్, అరసం నాయకులు పరుచూరి అజయ్, ప్రముఖ కళకారులు బి.నరేన్, కార్మిక నాయకురాలు రమాదేవి పాల్గొన్నారు.

'శ్రమకావ్యం' గానం పోస్టర్ ఆవిష్కరణలో గుండు నారాయణరావు, గిరిధర్, సునీల్, అజయ్, నరేష్, రమాదేవి

ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ సాహసోపేత నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ప్రభుత్వ స్వార్థ ప్రయోజనాల కోసం ఎక్సైజ్ శాఖ ఉద్యోగులను, రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టి ఏర్పాటుచేసిన సెబ్ విభాగం రద్దు, ఎక్సైజ్ శాఖ పునర్దరణ చేస్తూ కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో చేసిన తీర్మానం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జెఎసి నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ భవనంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి.నరసింహులు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల ఆకాంక్షలను మన్నించి ఈ విభాగాన్ని రద్దు చేసేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయాన్ని ప్రకటించిన నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ వల్ల రాష్ట్రానికి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. జెఎసి చైర్మన్ ఎస్.వి.వి.బాబ్జీరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెలల వ్యవధిలోనే ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల అభీష్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం శాఖ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కో చైర్మన్ మార్పు కోటయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎక్సైజ్ శాఖ ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెంపొందించడం, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు వి.వి.వి.ఎస్.ఎన్. వర్మ, రేణుక, పి. రామచంద్రరావు రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

జితారాలో ఆర్కె విద్యార్థులకు ప్లేస్‌మెంట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆర్కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జితారా కంపెనీలో ప్రతిభావంతులైన పది మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ప్రకటించడం సంతోషంగా ఉందని ఆర్కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య తెలిపారు. విశేషమైన అచీవ్‌మెంట్ అకడమిక్ ఎక్సలెన్స్, ఇండస్ట్రీ సంసిద్ధత పట్ల కళాశాల నిబద్ధత ప్రత్యేకత సంతరించేలా చేసిందన్నారు. ఎంపికైన విద్యార్థులు సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు, వృద్ధికి ప్రసిద్ధి చెందిన ప్రముఖ సంస్థ అయిన జితారాలో వివిధ విభాగాల్లో స్థానాలను పొందడం ద్వారా అసాధారణ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఆర్.కె.కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్లేస్‌మెంట్ సాధించడం కళాశాలలో అందించబడిన కఠినమైన శిక్షణ, సమగ్ర విద్యను నొక్కి చెబుతుందన్నారు. విద్యార్థులకు కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్, కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలిపారు. జితార కంపెనీలోను వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు. వారి సాఫల్యం వారి వృత్తిపరమైన ప్రయాణాన్ని మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్ గ్రాడ్యుయేట్‌లకు బెంచ్‌మార్క్‌ను మారుస్తుందన్నారు.

30న హెచ్‌సిఎల్ టెక్ బి జాబ్ ఫెయిర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ రాష్ట్రానికి అనేక కంపెనీలను ఆహ్వానిస్తూ యువతకు ఉపాధి అవకాశాల కల్పనను ప్రారంభించారు. ఇందులో భాగంగా 30న మొగల్రాజ్ పురం మోడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో 'హెచ్‌సిఎల్‌టెక్‌బి' అనే ఎంఎన్‌సి (మల్టీ నేషనల్ కంపెనీ) నిర్వహించబోయే డ్రైవ్‌ను మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-2024లో ఇంటర్మీడియట్ 75 శాతంతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని ఇంటర్ ఎంపిసి వారు కాకుండా బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి ఒకేషనల్ తదితర గ్రూపులకు చెందిన ప్రతి ఒక్కరు అర్హులన్నారు. హెచ్‌సి ఎల్‌టెక్ బీ' వారు నిర్వహించు డ్రైవ్ ఎంపిక ప్రక్రియలో సిఎటి, ఇంటర్వ్యూ వర్సాట్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు కంపెనీ తరుపున ఆఫర్ లెటర్‌ను పొందుతారన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి స్టేట్ సెక్రెటరీ మౌలానా హుస్సేన్ అహ్మద్, మోడ్రన్ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనస్, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ గఫూర్ తెలిపారు.

ఆత్మవిశ్వాసం, సంకల్పంతో ఎదిగిన అన్నపూర్ణ

అభినందన సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూరప్ లోని ఎత్తైన పర్వతమైన ఎల్బ్ పర్వతాన్ని అధిరోహించి భారతదేశానికి, ప్రత్యేకించి మన ఎపికి ఎనలేని పేరు తెచ్చిన పర్వతారోధకురాలు బండారు అన్నపూర్ణ అభినందన సభ మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవభవన్లో జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ పర్వతారోహణలో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. విజయపునిచ్చెన ఎప్పుడూ పైకే వుంటుంది. తమ ప్రయత్నాలను ఏనాడూ విడవకూడదనే అంశాన్ని తన మదిలో ఎప్పుడూ గుర్తుకు పెట్టుకుంటానని అన్నారు. చిన్నపుడి నుండే 2 వ తరగతినుండే స్కూలుకు నడక ద్వారానే వెళ్ళేదానిని అన్నారు. 2015 లో విపిబి స్కూల్లో ఉద్యోగం చేసే సమయంలోనే తనతోటి ఉపాధ్యాయులు మిత్రులు ప్రోత్సాహంతో ఎదోఒకటి సాధించాలనే కోరికతోనే, భర్త ప్రోత్సాహంతో మంగళగిరి పానకాలస్వామి కొండను రోజుకు రెండుసార్లు ఎక్కి దిగిడం పట్టునిచ్చిందన్నారు. విజయవాడ ఎడ్వంచర్ క్లబ్ ద్వారా ట్రెక్కింగ్ వెళ్ళేదాన్నన్నారు. ఈ అనుభవం ద్వారా 18,510 అడుగులు ఎత్తులో వున్న ఎల్‌బస్ అధిరోహణను పెద్ద సవాల్ గా తీసుకున్నాను. ఈ కార్యక్రమానికి ఎం.బి.వి.కె మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి అధ్యక్షత వహించారు. పెదవి విరుపులు, అవమానాలను ఎదుర్కొని సాధారణ మహిళ కూడా అందరిలాగే పర్వతారోదకురాలు అవ్వగలదనే సంకల్పదీక్షతో ముందుకు సాగి ఎల్‌బ్రస్ పర్వతాలను అధిరోహించిన మన తాడేపల్లికి చెందిన బండారు అన్నపూర్ణ ఈ నాటి నారీలోకానికి ఎంతో ఆదర్శవంతమైనదని స్వరూపరాణి అన్నారు. ఆమె ఈ

పయనంలో తోడుగా వుంటూ ప్రోత్సహించడమే కాకుండా 10 లక్షల రూపాయల దాకా ఖర్చుచేసిన భర్త మహేశ్వెడ్డి, తల్లి వెంకటేశ్వరమ్మల సహకారం ఎంతో మరువలేనిదని అన్నారు. జాతీయ క్రీడాకారిణి విజయశ్రీగుప్తా అన్నపూర్ణకు శాలువా కప్పి అభినందన జ్ఞాపికను అందజేశారు. ఎం.బి.వి.కె కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నపూర్ణ సంకల్పానికి, పట్టుదలను ప్రతీ మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారికి ప్రోత్సహిస్తే మన దేశ ప్రతిష్టను మరింత ముందుకు తీసుకు వెళతారని కొనియాడారు. ఎం.బి.వి.కె నుండి 25 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. వన్‌ఎర్త్ వన్ లైఫ్ లీలాకుమారి తమ సంస్థనుండి రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. సేఫ్ అధ్యక్షురాలు జి. జ్యోత్స్న గారు అభినందన జ్ఞాపికను అందించారు. మహిళలకు ఆదర్శంగా నిలిచిన అన్నపూర్ణను ఆమె కొనియాడారు. ఫోరంఫర్ ఆర్టిస్ట్ మహిళావిభాగం బాధ్యులు సంధ్యారాణి, లలిత సౌజన్య శాలువాకప్పి సన్మానించారు. ఎం.బి.వి.కె మహిళావిభాగం బాధ్యులు పి. విజయ అతిథులను వేదికమీదకు ఆహ్వానించారు.

వీనుల విందుగా కార్తీక్ వీణా వదనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారి సంగీత కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్టార్ హాస్పిటల్స్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రం సౌజన్యంతో రామకోటిలో చిట్టా కార్తీక్ వీణావాదనం శ్రోతలను సంగీత రస జగత్తులో విహరింప చేస్తూ సమ్మోహన పరిచింది. ప్రతి కృతి నాద పోషణ చేస్తూ శృతిలయల సమ్మిళితంగా జరిగిన వీణా వాద్య కచేరీ వీనుల విందు చేసింది. నవరాగ మాలిక వర్ణంతో ప్రారంభించి వరుసగా సావేరి రాగంలో ఎంత నేర్చినా, షణ్ముఖప్రియ రాగంలో మరి వేరే దిక్కు, ప్రధానాంశంగా వాగదీశ్వరి రాగంలో పరమాత్ముడు, నారాయణతే నమో నమో అన్నమయ్య సంకీర్తన, అరుణాచల శివ వంటి అంశాలను రాగం, నెరవు, తానం, కల్పనా స్వరంలో తన్మైన బాణీని కనబరుస్తూ

వాయించి వినిపించారు. కార్యక్రమాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి సివి.రావు పర్యవేక్షించగా ముఖ్య అతిథులుగా సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ (ఐఏఎస్)లు పాల్గొని విద్వాంసులను అభినందిస్తూ ప్రసంగించారు.

'ఉద్యోగుల స్వేచ్ఛను హరించిన వికేంద్రీకరణ'

రెండో రోజు నిరసనలో ఉద్యోగులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గత ప్రభుత్వం చేపట్టిన వాణిజ్య పన్నుల శాఖ వికేంద్రీకరణ ప్రక్రియ శాపంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖ డివిజన్- 2 కార్యక్రమంలో బుధవారం భోజన విరామం సమయంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున రెండో రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విజివల్ చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయం వనరులు సమకూర్చడంలో వాణిజ్య పన్నుల శాఖ ముందు వరుసలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం విధానాలతో వాణిజ్య పన్నుల శాఖ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు రావాల్సిన పలు రాయితీలు ఇవ్వకుండా వేధింపులకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రక్షాళన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అనంతరం సర్వీస్ అసోసియేషన్ డివిజన్ 2 అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వికేంద్రీకరణ పేరుతో జరిగిన విధ్వంసంపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ 1,3 అధ్యక్షులు టి భాస్కరరావు, ప్రసాద్ బాబు, ఏపీ సబార్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపట్ల గోపాల కృష్ణయ్య ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేతి వృత్తుల కళాకారులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చేతి వృత్తుల కళాకారులకు తగిన విధంగా ప్రోత్సాహం అందించేందుకు ప్రముఖ టెలికాం సంస్థ వి ఆర్టిజన్స్ ఆఫ్ ఇండియా పేరుతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి ఎం.ప్రసాద్ తెలిపారు. .నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. 60 మంది ప్రతిభావంతులైన చేతి వృత్తుల వారికి తగిన విధంగా ప్రోత్సాహం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వి స్టోర్ల వద్ద చేతి వృత్తుల వారు హ్యాండ్ పెయింటెడ్ గాజులు, చికన్‌కారీ ఎంబ్రాయిడరీ, పెయింటింగ్స్, బొమ్మలు, అలంకరించిన దీపాలు వంటి వాటిని ప్రదర్శనగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి, వన్‌టౌన్ : నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో పంజా సెంటర్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ హెల్త్ సెంటర్ బుధవారం ప్రారంభమైంది. ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ సబీబ్ రసూల్‌ఖాన్ కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజానీకానికి వైద్య సేవలందించేందుకు ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థ సీఈవో డాక్టర్ కే. విశ్వచరణ్ మాట్లాడుతూ వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య సేవలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్యామలాదేవి, డైరెక్టర్ డాక్టర్ ఎస్. బాబూలాల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ వి. ప్రసాద్, వివిధ విభాగాల నిపుణులు డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ కోలా విజయశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ హైదరాబాద్ జాతీయ రహ దారిపై గుంటుపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువతి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన

బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గుంటుపల్లి నుండి ఇబ్రహీంపట్నం ద్విచక్ర వాహనంపై వస్తున్న యువతిని అతి వేగంగా విజయవాడ వైపు నుండి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో యువతి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో మృతి చెందిన యువతి నలంద కళాశాల విద్యార్థిని మామిళ్ల జోషితగా సమాచారం. ప్రమాదానికి కారణమైన లారీని ఆపేందుకు వెనుక వస్తున్న వాహనదారులు ఆపేందుకు ప్రయత్నించగా వేగంగా పారి పోయినట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదంలో తమ కుమార్తె మృతి చెందిన సమాచారం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

చిన్నారికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నెలలు నిండకుండా ఏడో నెలలో పుట్టిన పాప కామెర్లు, లివర్ డిసీజ్‌తో బాధ పడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందు తోంది. తండ్రి వికలాంగుడు. పటమటలో ఓ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇప్పటికి చాలా ఖర్చు చేసి ఉన్నారు. ఈ నేప థ్యంలో సాయం కోసం దీవెన ఫౌండే షన్‌ను ఆశ్రయిం చగా ఫౌండే షన్

విజయవాడ సిటీ పోలీస్ వారు రూ.10 వేలు బుధవారం గ్రూప్ సభ్యులు రెండో ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్ర హాస్పిటల్‌కి వెళ్లి సహాయం అందించారు.